స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 91 | హైదరాబాద్ | శనివారం | 7-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

హైదరాబాదు కార్పొరేషన్‌లో కాంగ్రెసు బలం పెంపు

హైదరాబాద్, ఏప్రిల్ 6: మొత్తం 94గురుసభ్యులుగల హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కాంగ్రెసు పార్టీ బలం 43కి పెరిగింది. ఏప్రిల్ 4 న శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి అధ్యక్షతన మున్సిపల్ కాంగ్రెసుపార్టీ సమావేశమై ఈ దిగువ స్వతంత్రులను కాంగ్రెసులో చేర్చుకుంటూ నిర్ణయించింది: సి. ఎ. ఆర్. రెడ్డి, అనంతరెడ్డి, జగదీశ్వర్, వీరయ్య, ఎ. వెంటయ్య. కమ్యూనిస్టుపార్టీసభ్యుడు శ్రీ ఎం.వి. కుమార్ తాను కాంగ్రెసులో చేరదలుస్తూ పెట్టుకున్న దరఖాస్తు ఇంకా పరిశీలనలో ఉంది.

క్రిస్టమస్ దీవులలో అణుపరీక్షలు

యునైటెడు స్టేట్సు ప్రభుత్వ ఆయత్తత

లండన్, ఏప్రిల్ 6

పసిఫిక్ సముద్రంలోని బ్రిటిష్ వారి క్రిస్టమస్ దీవులలో యునైటెడ్ స్టేట్సు అణుపరీక్షల జరుపదలుస్తుండటంవల్ల ఈనెల 15వ తేదీనుండి విమానాలు పడవలు ఆప్రాంతంలో ప్రయాణించరాదని బ్రిటిష్ మరియు యునైటెడ్ స్టేట్సు అధికారులు హెచ్చరిక చేశారు.

ఈదీవుల చుట్టూ 4 వేల చదరపు మైళ్ళప్రాంతం నిషిద్ధ ప్రదేశంగా ప్రకటించబడింది.

మద్రాస్ సమీపంలో ఘోరమైన లారీ ప్రమాదం

ఒక ఆంధ్ర సూపర్‌వైజర్‌తో సహా ఐదుగురి మృతి

మద్రాస్, ఏప్రిల్ 6

మద్రాస్ గుమ్మిడిపూండి రోడ్డుపై గత మంగళవారం రాత్రి ఒక లారీ ప్రమాదానికి లోనయి ఐదుగురు చనిపోయారు. ఇందులో నల్గురు వెంటనే మరణించారు. మద్రాసుకు ముప్పది మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం జరిగింది. లారీరోడ్డుపైగల చిన్నవంతెనకు గ్రుద్దుకొని తలక్రిందులైంది. ఈ లారీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటుకు చెందినది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిలో నిమగ్నమై ఉన్నది. ప్రమాదస్థలంలో చనిపోయిన ఇద్దరిలో ఆంధ్ర పి డబ్ల్యు డి. సూపర్‌వైజర్ వీరభద్రరావు ఒకరు. మిగతా ముగ్గురు మద్రాస్ జనరల్ ఆస్పత్రికి చేర్చిన తర్వాత మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో ఇద్దరు ఆస్పత్రిలో కోలుకొంటున్నారు. డ్రైవర్ ప్రక్కన ఈ సూపర్‌వైజర్ ఫ్రంట్‌సీటులో కూర్చొని ఉన్నాడు. మిగతా ముగ్గురు లారీపై కూర్చొని ఉండగా ఈప్రమాదంలో వారిపై పిలిం డర్లుపడి చితికిపోయారు. డ్రైవరుకు గాయాలు తగలలేదు. ఆతను తర్వాత పోలీసుల వశమైనాడు.

హైదరాబాద్‌లో సింథెటిక్ డ్రగ్‌ఫ్యాక్టరీ

గడువులోపల నెలకొల్ప బడగలదని ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 6

హైదరాబాద్ (సనత్‌నగర్) లో సోవియట్ సహాయంతో నెలకొల్ప సంకల్పించిన సింథటిక్ ఔషధ కర్మాగారం అనుకొన్న గడువు కాలములో యే స్థాటు చేయబడుతుందని యీ కార్యక్రమంలో యెలాంటి మార్పు ఉండబోదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

వచ్చే అక్టోబరునెలలో జరుగనున్న రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలుజరుపవి నిర్దేశించిన సమగ్ర సహకార బిల్లు ప్రతిపాదింపబడగలదని ఆయన విలేఖరులకు చెప్పారు.



ఏప్రిల్ 7 వ తేదీ ప్రపంచారోగ్య దినోత్సవం, ఈసారి అంధత్వ నిర్మూలన ప్రత్యేకంగాచేపట్టబడింది. డెహ్రాడూన్‌లోని అంధవయోజన శిక్షణ కేంద్రంలోని అంధ యువకుల సంగీత కచేరీచేస్తున్నదృశ్యం

పశ్చిమ న్యూగినీలోని నూనె కేంద్రం ఇండొనీషియా వశం

రష్యాఆయుధాలసాయంతో గెరిల్లాదళాలముందంజ

జకార్తా, ఏప్రిల్ 6

డచ్చివారి అధీనములోఉన్న పశ్చిమ న్యూగినీలోని నూనె కేంద్రము సొరాంగ్ పట్టణాన్ని ముట్టడించి ఇండొనీషియా గెరిల్లాదళాలుఅనేకమంది డచ్చిసైనికుల్ని హతమార్చినట్లు [illegible] అంటారా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఇండొనీషియా గెరిల్లాల స్వాధీనములోఉన్న సొరంగపట్టణ తీరప్రాంతమంతటా ఇండొనీషియా నౌకాదళ గస్తీఉన్నట్లు నౌకాదళాధిపతి రేర్ అడ్మిరల్ ఆర్. ఇ. మార్తాంతి వాట ప్రకటించాడు.

సోవియట్ ఆయుధాలు, పరికరాలు సమయంకన్న ముందుగానే చేరుతున్నాయని వాటిసాయంతో ఇండొనీషియా ముందంజవేస్తున్నదని నౌకాదళాధిపతి అసిస్టెంట్ అలీ సదికిన్ ప్రకటించాడు.

ఇంతకుపూర్వమే ఇండొనీషియాచే విముక్తపరుపబడిన వైగో ద్వీపంవైపు నుండి ఇండొనీషియాగెరిల్లాలుపశ్చిమ న్యూగినీలోకి చేరుతున్నారని జకార్తా రేడియో తెలిపింది. ఈ ద్వీపం పశ్చిమ న్యూగినీకి 28 మైళ్ళదూరంలోమాత్రమే ఉంది.

రాజకీయ పార్టీల ప్రాతిపదిక

కులాలు మతాలు కారాదని ఉప రాష్ట్రపతి అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాజకీయపార్టీలు ఆర్థిక రాజకీయ కార్యక్రమాలపై పనిచేయాలి గాని మతప్రాతిపదికపై వ్యవహరించరాదని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నిన్న పాయంత్రం సలహాయిచ్చారు.

అఖిల భారత సిక్కు ఫెడరేషన్ అధ్యక్షులు లాభ్‌సింగు నారంగ్ గౌరవార్థం ఢిల్లీపౌరులు ఏర్పరచిన కార్యక్రమానికి అధ్యక్షతవహిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ కుల మత తత్వాలకు రాజకీయాలలో స్థానం ఉండరాదని అన్నారు. ప్రతివర్గానికి అభివృద్ధిచెందడానికి పూర్తి అవకాశాలు లభించాలని భారతదేశంలో మనము చేస్తున్న కృషి అంతా అన్నివర్గాల అభివృద్ధి కొరకే గాని, ఏ ఒక్కరికి పరిమితమై లేదని వివరించారు

శ్రీ నారంగ్ రాజకీయాలు అర్థనిరపేక్ష సాహిత్యానికిచేసినకృషిని ప్రశంసించారు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత తీర్చాల్సిన అవసరం

ఢిల్లీలో జరిగిన లఘుపరిశ్రమల బోర్డు సమావేశంలో స్పష్టీకరణ

హైదరాబాదు, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో విద్యుచ్ఛక్తి సప్లయి పరిస్థితిని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను నిరంతరం ఢిల్లీలో జరిగిన లఘుపరిశ్రమల బోర్డు సమావేశములో గట్టిగా ప్రతిపాదింపబడినట్లు ఆ సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు తెలిపారు.

లఘు పరిశ్రమలబోర్డు ఏప్రిల్ 23 తేదీల్లో ఢిల్లీలో సమావేశమైంది.

లఘు పరిశ్రమల రంగంలోకి భారీ పారిశ్రామికులు చొచ్చుకురావడాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా యీ బోర్డు పరిశీలన జరిపింది

లఘు పరిశ్రమల యూనిట్లకుఅవసరమయ్యే నివుణులను తయారుచేసేందుకు ప్రతి రాష్ట్రానికి ఒక ప్రోటోటైప్ సంస్థ ఉండాలనీ ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక క్షేత్రం ఏర్పాటు కావాలనీ కూడా బోర్డు సమావేశం భావించినట్లు డా॥ లక్ష్మీనరసయ్య తెలిపారు. ఇప్పుడు 5 లక్షలకుమించిన పెట్టుబడి అంటే భారీ పరిశ్రమలుగా పరిగణిస్తున్నారు. ఈ పెట్టుబడి 10 లక్షలవరకుఉన్నా లఘుపరిశ్రమలుగా పరిగణించ బడాలని బోర్డువారు కోరుకున్నట్లాయన చెప్పారు.

యూసుఫ్ గూడాలో కేంద్రంఆధ్వర్యాన ఏర్పాటు అవుతున్న లఘుపరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రానికి 9 వ తేదీన డా॥ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం జరుపుతారు ఇండియాలో ఇటువంటి సంస్థఇదే మొదటిది

ఉత్తమ ఫీచర్ ఫిలింగా బెంగాలీ చిత్రం యెంపిక

తెలుగులో 'భార్యాభర్తలు' చిత్రానికి 1961 రాష్ట్రపతి రజత పతకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

1961 రాష్ట్రీయ బహుమతికి ఉత్తమ ఫీచర్ చిత్రంగా "భానిని నివేదిత" అను బెంగాలీచిత్రాన్ని కేంద్రకమిటీ నిర్ణయించింది. రాష్ట్రపతి సువర్ణ పతకము దీనికియబడును. చిత్రనిర్మాతకు 20 వేలు, డైరెక్టరుకు 5 వేలు నగదు బహుమతులు కూడా లభిస్తాయి.

రెండవస్థానం "పవమన్నిప్పు" అను తమిళచిత్రానికి లభించింది. దీనినిర్మాతకు రు. 10 వేలు, డైరెక్టరుకు 2500 రూపాయల నగదు బహుమతులు లభిస్తాయి. మెరిట్ సర్టిఫికెట్ కూడ ఇవ్వబడును.

మూడవ బహుమతికి "ప్రవంచ్" (మరాఠి) ఎంపిక చేయబడింది దీనికి అఖిలభారత సర్టిఫికెట్ ఇవ్వబడును.

5 పిల్లల చిత్రాలు, 7 డాక్యుమెంటరీలు, 7 విద్యా విషయక ఫిల్ముల, కొన్నిఫిల్ములు కేంద్రకమిటీచే పరిశీలింపబడినవి. శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన మార్చి 19 నుండి ఏప్రిల్ 2 వరకు కేంద్రకమిటీ చిత్రాలను పరిశీలించి పై నిర్ణయాలు చేసింది.

ప్రధానమంత్రి సువర్ణ పతకానికి పిల్లల చిత్రాలందు "హాట్ గాల్ విజయ" అనుహిందీ చిత్రం యెంపిక చేయబడింది. నిర్మాతకు రు. 20 వేలు, దర్శకునకు 5 వేల బహుమతులుకూడ లభిస్తాయి. "సావిత్రి" అను మరొక హిందీచిత్రానికి మెరిట్ సర్టిఫికెటు, దాని నిర్మాతకు 10 వేలు, దర్శకునకు 2500 రూపాయల బహుమతు లీయబడును. నన్నే మున్నే అను మరొక హిందీచిత్రానికి అఖిలభారతసర్టిఫికెటుకై యెంపిక చేయబడింది.

డాక్యుమెంటరీ చిత్రాలలో రవీంద్రనాథ్ టాగూర్ (ఇంగ్లీషు)చిత్రం రాష్ట్రపతి సువర్ణ పతకానికి యెంపిక చేయబడింది. నిర్మాతకు 4 వేలు, దర్శకునకు ఒకవేయి రూపాయల బహుమతులు లభిస్తాయి ఇంగ్లీషు డాక్యుమెంటరీ "అవర్ ఫెదర్డు ఫ్రెండ్స్" కు మెరిటు సర్టిఫికెటు దాని నిర్మాతకు 2 వేలు, దర్శకునకు 500 రూపాయల బహుమతులు లభిస్తాయి. "రొమాన్స్ ఆఫ్ ది ఇండియన్ కాయిన్" అను మరొక ఆంగ్ల డాక్యుమెంటరీకి అఖిలభారత సర్టిఫికెటు లభిస్తుంది.

విద్యావిషయక చిత్రాలందు సిటన్‌కల్టివేషన్ (నిమ్మజాతి తోటల పెంపకం) అను ఇంగ్లీషు చిత్రానికి రాష్ట్రపతి సువర్ణపతకం లభిస్తుంది. నిర్మాతకు 4 వేలు, దర్శకునకు 1000 రొక్కపు బహుమతులు కూడ లభిస్తాయి. మెరిట్ సర్టిఫికెట్‌కు "కాయిర్వర్కర్" [ఇంగ్లీషు], అహ్వాన్ [హిందీ] అఖిల భారత సర్టిఫికెట్‌కు యెంపిక చేయబడినవి.

కాశ్మీర్‌పై భద్రతా మండలి చర్చ

ఈనెల 21న సంభవం కావచ్చుట

న్యూయార్క్, ఏప్రిల్ 6

కాశ్మీర్ సమస్యను భద్రతా మండలి ఈనెల 24 న చర్చకు తీసుకోగలదని పాక్ ప్రతినిధివర్గంద్వారా తెలుస్తున్నది. ఈ 24 వ తేదీకి పలురాజ్యాలు సుముఖంగా ఉన్నాయట.

కెన్యా రాజ్యాంగం

కాడుపార్టీ ఆమోదం

లండన్, ఏప్రిల్ 6

కెన్యా అధికార పక్షమగు కాడు పార్టీ బ్రిటిష్ ప్రభుత్వం కెన్యాకయి ప్రతిపాదిస్తున్న రాజ్యాంగాన్ని ఆమోదించింది.

బ్రిటిష్ వలస శాఖ కార్యదర్శి రెజినాల్డు మాల్డింగ్ అందచేసిన యీ రాజ్యాంగాన్ని జోమో కెన్యాటా యొక్క కాడుపార్టీ ఇదివరకే ఆమోదించింది. ఈ రాజ్యాంగం కాడుపార్టీ యొక్క ఫెడరల్ వ్యవస్థ కావాలనే అభిప్రాయం కలవారి కాడుపార్టీ యొక్క కేంద్రీకృత వ్యవస్థ కావాలనే వారిని చాలావరకు సంతృప్తి పరచగలదు.

గ్రామస్థులపై దోపిడి దొంగల కాల్పు

పథ్నాలుగురికి గాయాలు

బారెల్లి, ఏప్రిల్ 6

దేవోరియా పోలీసు సర్కిల్‌లోని కాన్మాన్ గ్రామంలో కొందరు గ్రామస్థులపై దోపిడిదొంగలుకాల్పులు జరుపడంవల్ల పథ్నాలుగురికి గాయాలు తగిలినవి.

ఈ దొంగలు కొన్ని ఇండ్లలో దొరలకి దోచుకున్నారట. వీరిని గ్రామస్థులు ముట్టడించ ప్రయత్నించగా వారిపై దొంగలు కాల్పులు జరిపారు. పోలీసులు వచ్చేవరకల్లా దొంగలు ఎక్కడివారక్కడ పారిపోయారు.

హెచ్చరాజు ప్రకటన

5 హార్స్ పవర్స్ కూపర్ కంపెనీ డిజెల్ ఆయిల్ ఇంజను ఒకటి నీటి పంపుతో సహా మంచి పరిస్థితిలో 19 ఏప్రిల్ 1962 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మార్కెట్ కమిటీ కార్యాలయం (జహీరాబాదు), ఆవరణలోహెచ్చరాజుచేయబడును. వివరాలకై మార్కెట్ కమిటీ సూపరింటెండెంట్‌ను సంప్రదించండి.

సం. మానిక్ రెడ్డి
మార్కెట్ కమిటీ అధ్యక్షులు
జహీరాబాదు

రాష్ట్రపతి - ఉపరాష్ట్రపతి యెన్నికకు తేదీల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు తేదీలను నిర్ణయిస్తూ నేడు ప్రకటన జారీచేయబడింది.

నామినేషన్లు దాఖలు చేయుటకు చివరితేది ఏప్రిల్ 16, స్క్రుటిని 18న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఏప్రిల్ 21 లోగా జరగాలి, అవసరమైతే మే 7 న పోలింగు ఉంటుంది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి మే 12న పదవులనుండి తొలగాలి నూతనముగా యెన్నుకోబడువారు అమరునటి దినం అధికారాలను స్వీకరిస్తారు.

రాష్ట్రపతి యెన్నికకు లోకసభ కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. కౌల్‌ను. ఉపరాష్ట్రపతి యెన్నికకు రాజ్యసభా కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. ముఖర్జీని రిటర్నింగ్ ఆఫీసర్లుగా ఎన్నికల సంఘం నియమించింది. నెలవురోజుల్లో తప్ప ఇతరరోజుల్లోఉదయం 11 నుండిసాయంత్రం 3 గంటల మధ్య నామినేషన్ పత్రాలను అభ్యర్థిగానీ, ప్రతిపాదకుడుగానీ లేక బలపరచు వ్యక్తిగానీ రిటర్నింగ్ ఆఫీసర్లకందజేయాలి.

1957 లో రాష్ట్రపతి యెన్నికకు 8897 గురు ఎలక్టర్లుయుండిరి. ఇపుడు యీ సంఖ్య 8920 కి పెరిగిరి. లోకసభ, రాజ్యసభ, శాసనసభల సభ్యులు రాష్ట్రపతిని యెన్నుకుంటారు.

ఉపరాష్ట్రపతినిలోకసభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే యెన్నుకుంటారు.

1957 లో ఉపరాష్ట్రపతి ఏకగ్రీవంగా యెన్నికయ్యాయి. కాని రాష్ట్రపతి పదవికి ముగ్గురు పోటీచేశారు డా॥ రాజేంద్ర ప్రసాద్ అత్యధిక మెజార్టీ ఓట్లతో యిద్దరు ప్రత్యర్థులను ఓడించి యుండిరి.

నెవాడలో అమెరికాచే అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, ఏప్రిల్ 6

అమెరికా నెవాడలో మరొక అణ్వస్త్రమును భూగర్భంలోపేల్చిందని అణుశక్తికమిషన్ ప్రకటించింది. నిన్నజరిగినపరీక్షతో అమెరికాభూగర్భములో యింతవరకు 25 అణ్వస్త్రములను పేల్చింది.

అంధత్వ నివారణ

ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

అంధులజాతీయసంస్థ వెలువరిస్తున్న "అంధుల సందేశం" అనే పత్రికకు ప్రధానమంత్రి క్రింది సందేశంపంపారు. ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ యీ నెల 7వ తేదీనజరిగే ప్రపంచ ఆరోగ్యదినోత్సవసందర్భంగా అంధజన సంక్షేమం పట్ల శ్రద్ధవహిస్తోంది.

"అంధత్వనివారణకృషిఅతిముఖ్యమైనదనడంలో సందేహాలులేవు. భారతదేశంలో అంధత్వకేసులలో చాలావు 90 శాతము నివారించదగినవే. అతి ముఖ్యమైన యీ కృషిలో అంధుల జాతీయ సంస్థ [illegible] సాధించాలని నా ఆకాంక్ష.

ఆల్జీరియాలో 22 గురి మృతి

అల్జియర్స్, ఏప్రిల్ 6

అల్జీరియా అంతటా నిన్న మొత్తం 22మంది చనిపోయారు. మరో 15 మంది గాయపడ్డారు. ఓరాన్‌లో 12గురు అల్జియర్స్‌లో 7 గురు చనిపోయారు. చనిపోయిన వారిలో 19గురు ముస్లింలు. మొన్న రాత్రి అల్జియర్స్‌లో 10 ప్లాస్టిక్ బాంబులు పేలినవి.

దక్షిణ వీట్నాంలో యుద్ధ ప్రజ్వలన

అమెరికా జోక్యం ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చునని కాంబోడియా హెచ్చరిక

పాంఫే, ఏప్రిల్ 6

దక్షిణవీట్నాంలో అమెరికా సైనిక జోక్యమువల్ల ప్రపంచ యుద్ధప్రమాదము ఉందని నేడు కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక్ తన అభిప్రాయము ప్రకటించాడు.

వీట్నాం సమస్యా పరిష్కారానికి చైనా సూచించినట్లు అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడము మంచిదని నరోదం అన్నాడు.

దక్షిణ వీట్నాంలో మార్పు రాజ్యాలు కూడా జోక్యము కల్పించుకొనే టంతగా అమెరికా సైనిక జోక్యము తీసుకుంటున్నదనీ కాంబోడియాకు ఈవ్యవహారములో జోక్యం తీసుకోవాలని లేకపోయినప్పటికీ ప్రపంచ యుద్ధ ప్రమాదము నుండి తప్పించుకోడము అవసరమనీ ప్రిన్స్ నరోదం అన్నాడు.

ఇటీవలగా దక్షిణ వీట్నాంలో అమెరికా సాయంతో ప్రభుత్వదళాలు కమ్యూనిస్టు విప్లవ దళాల మీద యుద్ధము ప్రకటించాయి. దక్షిణ డెల్టాప్రాంతములోను మధ్యవీట్నాం తీర ప్రాంతములోనూ పోరాటము తీవ్రముగానే ఉన్నట్లు సైగాన్‌మంది వార్తలు చేరుతున్నాయి. నిన్న ఒక అమెరికన్ హెలికాప్టర్ కూల్చివేయబడింది. ప్రభుత్వదళాలు 200కమ్యూనిస్టు గెరిల్లాలమీద దాడిచేసి 80 మందిని హతమార్చాయి. నేడు కూడా బిన్‌దిన్ రాష్ట్రములోని క్విన్ అను చోట యీ పోరాటము సాగుతూనే ఉన్నదట. గత సోమవారమువాడు ఇక్కడ జరిగిన పోరాటంలో ఆయుధ సామగ్రి అయిపోయినందున జిల్లాధికారి ఆత్మహత్య చేసుకున్నాడు కూడా.

కాశ్మీర్‌కు 11 మందితో నూతన మంత్రివర్గం

లోకసభకు ప్రతినిధుల నెన్నుకొనేందుకు కొత్తఅసెంబ్లీ సమావేశం

జమ్ము, ఏప్రిల్ 6

కాశ్మీర్ విధాని బక్షీగులాం మహ్మద్ తన నూతన మంత్రివర్గాన్ని యీ సాయంత్రం ప్రకటించాడు. 9 మంది కాబినెట్ మంత్రులు, ఇద్దరు స్టేట్ మంత్రులుగల ఈ నూతన మంత్రివర్గం రేపు ఉదయం ప్రమాణస్వీకారం చేస్తుంది.

వైదొలిగిన 11 గురు సభ్యుల మంత్రివర్గంనుండి ఇద్దరు మాత్రమే పదిలిచేయబడ్డారు. వారు; శ్యామ్‌లాల్ సరాఫ్, జి. ఎం. రాజపురా, శ్రీ జి. ఎం. సోగన, శ్రీ భగవత్ చజ్జూరాంలు స్టేట్ మంత్రులుగా వేమిలోబడ్డారు. ప్రధాని బక్షీకాకమిగిలిన కాబినెట్ మంత్రులు వీరు: జి.ఎం. సాదిక్, గిరిధరలాల్ డోగ్రా, శంసుద్దీన్, సయ్యద్ మీర్ ఖాసిం, దీవాన్‌చంద్ మహాజన్, అసదుల్లామీర్, చునీలాల్ కొట్వాల్, డి. పి. ధార్.

జమ్ము-కాశ్మీర్ నూతన శాసనసభ తొలి సమావేశాన్ని నేడు సదర్ రియాసత్ కరణ్‌సింగ్ ప్రారంభించారు లోకసభకు జమ్ము కాశ్మీర్ ప్రతినిధుల్ని ఎన్నుకోడానికే యీ సమావేశం ఏర్పాటు చేయబడినట్లు ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ సాధించిన ప్రగతి వాయన ప్రస్తావించారు. కాశ్మీర్‌లో పాకిస్తాన్ అక్రమిత ప్రాంత ప్రజలకు ప్రజాస్వామ్య హక్కు నిరాకరింప బడుతున్నందు శాయన విచారం వెల్లడించారు.

కాశ్మీర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం మే, జూన్ నెలల్లో శ్రీనగర్‌లో జరుగుతుంది.

ఆంధ్రులకు ఏరంగంలోనూ అర్హప్రాతినిధ్యందొరకడంలేదు

అందరూఐక్యంగా మనస్థానం సాధించుకోడానికి ప్రయత్నించాలని మంత్రి డా॥చెన్నారెడ్డి

(మా విలేఖరి)

హైదరాబాదు, ఏప్రిల్ 6

"ఆంధ్రులు అర్హతకు, సమర్థతకు, యోగ్యతకుతగ్గ స్థానము ప్రాతినిధ్యం ఏ రంగములోనూ లభించడములేదు. అర్హ స్థానాన్ని ఆంధ్రులు సాధించుకోడానికి అందరూ ఐక్యముగా ప్రయత్నము చెయ్యాలి" అని రాష్ట్ర ప్రణాళికామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడొక సాంస్కృతిక సభకు అధ్యక్షతవహిస్తూ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి శాసనసభ్యులు నల్గురైదుగురు గవర్నర్లు నియమింపబడుతారే గాని నిజమైన అధికార పదవులలో ఆంధ్రులకు తగు ప్రాతినిధ్యము ఉండడములేదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు భారీ పరిశ్రమలు కేటాయించడంలో కూడా అనుచిత స్థానము ఇవ్వబడడములేదు. అందరము యీ విషయము గుర్తిస్తున్నదే. ఐక్యముగా ఆంధ్రులకు అన్ని రంగాలలో అర్హ స్థానము సాధించడానికి ప్రయత్నించాలిఅనిడా॥ ఎం. చెన్నారెడ్డి "ఇద్దరు మిత్రులు" శత దినోత్సవ సభలో అన్నారు. ఇటీవల అంతర్జాతీయ చలనచిత్రోత్సవముఢిల్లీలోజరిగినప్పుడు తమిళకారల తరపున శ్రీమతి సావిత్రి ఆవ్యోనింపబడిందేగాని తెలుగు కారాగణము నుండి కేంద్రప్రభుత్వము ప్రాతిధ్యాన్నే ఇవ్వలేదు నటుడు శ్రీ నాగేశ్వరరావు ఫిలిం సంస్థ [illegible] వివరించారు.

యీ సమావేశములో ప్రస్తావించిన మీదట ప్లానింగు మంత్రి శ్రీ చెన్నారెడ్డి తమ అభిప్రాయం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చలనచిత్రాల ద్వారా కోటిరూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ చలనచిత్ర పరిశ్రమకు తగు ప్రోత్సాహం ఇవ్వబడడంలేదని ప్రభుత్వం ఆలోచనకల్పించి [illegible] చలనచిత్ర పరిశ్రమకు [illegible] ప్రభుత్వానికి [illegible] రాయితీలు [illegible] శ్రీ నాగేశ్వరరావు [illegible] ఫిలిం సంస్థ [illegible] వివరించారు.

నలుగురికి అర్థమైతేనే రాజ్య ప్రయోజనం

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీ కాళీకృష్ణాచార్య అభిభాషణ

హైదరాబాద్, ఏప్రిల్ 6

"రచన సంక్షిప్త సామర్థ్యంతోగా ఉండడమే శ్రేయస్కరం. గద్యకావ్య పాఠకులన్న ప్రాణాధికమే ఉచితమైన తైలి కావ్యరచయితలకు నడమంత్రికి అర్థమైనట్లయితేనే పాఠకులకు" అని ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి మధ్యశ్రీ కాళీకృష్ణాచార్య నిన్న బూర్గు మహాదేవ్ హాలులో శ్రీ రామా బుక్ డిపో వారి ఆధ్వర్యాన జరిగిన శుభకృత్ ఉగాది సభకి అధ్యక్షత వహిస్తూ అభిప్రాయం వెల్లడించారు. అర్థం కాకుండా వ్రాయడమే గొప్పగా భావించేవారున్నట్లయితే వాళ్ళకొక నమస్కారం అని శ్రీ కృష్ణాచార్య పేర్కొన్నారు. ప్రసంగవిశారదుడు కృష్ణకవి రచిత భారత భాగవత వచన గ్రంథాల పేరు ప్రయోజనాన్ని ఆంధ్రాస్థానకవి ఉగ్గడించారు.

గోష్ఠిలో దైవజ్ఞ వేలూరి సుబ్రహ్మణ్యశాస్త్రి పంచాంగం వినిపించారు. శ్రీ మాన చలమర్తి పంచాంగ కార్యులు ప్రభృతులు కవితాగానం చేశారు. శ్రీ కె.ఎస్. శర్మ రాధాంత పంచాంగం వినిపించారు.

గోష్ఠిలో పాల్గొన్న వారందరినీ రామాబుక్ డిపో అధిపతి శ్రీ పల్కా శంకరయ్య సత్కరించారు. (మా.వి)

సమాచార, న్యాయశాఖలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 8 గంటలకు బయలుదేరి [illegible] అదే రోజు రాత్రి 8 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు

ముఖ్యమంత్రి [illegible] నీలం సంజీవరెడ్డి [illegible] 11-4 [illegible] బయలు దేరుతారు [illegible] నుంచి [illegible] తేదీ ఉదయం 8-30 గంటలకు హైదరాబాదు [illegible]

హైదరాబాద్ [illegible]

[illegible] సంస్థలలో [illegible] ఉత్సాహవంతులయినయువకులు "నర్తనశాల" పేరుతో కొత్త ఫిలిం సంస్థ నెలకొల్పారు సంస్థ ప్రారంభోత్సవం నిన్న ఉదయం [illegible] "మయూరా" కాల్యాలయంలోజరిగింది. ఈసందర్భంలో ఆహూతులకు అల్పాహారం [illegible] ఆహూతులకు [illegible] ప్రతినిధి [illegible] వివరించారు.

శ్రీమతి కెనడీ భారత పర్యటన

శ్రీమతి ఇందిరా గాంధీ

న్యూయార్క్ (వాషింగ్టన్ బ్యూరో), ఏప్రిల్ 6

అమెరికాలో ఉపన్యాసాలిస్తూ పర్యటిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడ తన మూడవ ప్రసంగములో రేపటివల భారత దేశములో పర్యటించిన శ్రీమతి జాన్ ఎఫ్ కెనెడీ, ఇండియాలో అమెరికన్ శాంతి దళము గురించి ప్రశంసించింది.

వాషింగ్టన్ యూనివర్సిటీలో గత వారము 1962 ప్రాముఖ్యము పై ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ "భారత పరిణామాలు, ప్రజాస్వామ్య కృషి" గురించి చెప్పింది.

అమెరికా ప్రథమ మహిళ భారత పర్యటనను ప్రస్తావించి శ్రీమతిగాంధీ "ఆమె ఇండియాలో పర్యటించాలను కోవటంలో ఆమెలోని ఉదాత్త వైఖరి వెల్లడైంది. ఒకొక్కప్పుడు అధికారుల పర్యటన కంటే అనధికారుల పర్యటన గొప్ప ప్రయోజనాలు సాధించగలదు. ముఖ్యముగా శ్రీమతి కెనెడీ వంటి చలాకీ, ఆకర్షణీయమైన వారి పర్యటన మరింత ఉపయోగము" అన్నది.

అమెరికన్ శాంతిదళం "అంతర్జాతీయ జీవితములో అత్యంత అమూల్యమైన ప్రయోగము చేస్తున్నది" అని శ్రీమతి గాంధీ ప్రశంసించింది.

అధిక జీవన ప్రమాణముగల అమెరికన్లు అత్యల్ప జీవన ప్రమాణము గల భారత గ్రామాలలో నివసించుట మనేది చాల గొప్ప విషయము అన్నదామె.

ప్రపంచ వ్యవహారాలలో భారత దేశము అవలంబిస్తున్న తటస్థ విధానం పట్ల అమెరికన్లు ఆశ్చర్యము వెల్లడిస్తున్న సంగతి తాను గుర్తించానన్నది శ్రీమతి గాంధీ.

"అమెరికా కూడా అనేక సంవత్సరాలు ఇట్టి విధానాన్నే అవలంబించి నప్పుడు ఇండియా వైఖరిపట్ల అమెరికన్లు ఎందుకుఆశ్చర్యపడుతున్నారో నాకు తెలియకుండా ఉంది" అన్నది.

అధీన విధానము, సైనిక కూటాలలో పాల్గొనక పోవటమంటే అర్థము "గోడమీద పిల్లివాటము కానేందు" ప్రతి సమస్య దాని జాగోగులమట్టి నిర్ణయించబడాలని భారతీయుల భావము, అన్నది శ్రీమతి గాంధీ.

శ్రీమతి ఇందిరాగాంధీ భారత దేశపు సుదీర్ఘ రాజకీయ చరిత్ర స్వాతంత్ర్య పోరాటము గురించి చెప్పింది తర్వాత సదస్యుల ప్రశ్నలకు జవాబులిచ్చింది.

—...—

నూతన వాతావరణ పరిశోధన కేంద్రం

కలరాడో, ఏప్రిల్ 6

వాతావరణ పరిస్థితులను సవిస్తరముగా పరిశీలించేటందుకు బౌల్డర్ (కలరాడో)లో అమెరికా ఒక కార్పొరేషన్ నిర్వహిస్తుంటుంది. నేషనల్ సైన్సు ఫౌండేషన్ ఆధ్వర్యాన జరిగే ఆ కార్యక్రమంలో ఏకైక విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా నిర్వహించలేని తీవ్రసమస్యలను పరిష్కరిస్తుంటారు.

స్వల్ప, దీర్ఘకాల వాతావరణ సూచనలు, స్థానిక, ప్రాంతీయ, ఖండాంతర స్థాయిలో మౌలిక పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతవి.

ఢిల్లీ, డెహ్రాడూన్, మసూరి నుండి తిరిగిరాక

హైదరాబాద్

శనివారం 7-4-1962

ప్రఖ్యాత నేత్ర పరిజ్ఞా నిపుణులు (షోరూం మరియు కంటి క్లినిక్ జనతా అప్టిస్యన్ హాస్పిటల్) డాక్టర్ లుఖ్మాన్ రెండు వారముల క్రిందట, ఢిల్లీ, డెహ్రాడూన్ మరియు మసూరీ పోయి యుండిరి. 1962 మార్చి 29వ తేదీ హైదరాబాదు నగరమునకు తిరిగివచ్చిరి. కావున తమ నేత్రపరీక్ష చేసికొనదలచిన వారు యథాప్రకారం సాయంకాలము 4 నుండి రాత్రి 8 గంటలవరకు వారి షోరూం మరియు క్లినిక్ జనతా అప్టిస్యన్ నిజాం పాహిరోడ్ (ప్రస్తుత పేరు జవహర్‌లాల్ నెహ్రూరోడ్) హైదరాబాద్ వచ్చి సలహా పొందవచ్చును.

నోట్: డాక్టర్ గారి రెండు వారాల పర్యటన సందర్భములో వారు లేనప్పుడు వారి షోరూంలో ఎవరయిన కంటిఅద్దములు పొందదగిన ఇబ్బందికరంగా ఉన్న పక్షమున ఇబ్బందులు వచ్చి డాక్టర్ లుఖ్మాన్ గారిని సందర్శించి సాయంకాలము 4 నుండి 8 గంటల మధ్య సిస్సందేహముగా ఉచిత సలహా పొందవచ్చును. కంటి అద్దములలో ఏదైన లోపములు ఇబ్బందులు కన్న పక్షాలలో జ్ఞతిఫలము లభించే అవకాశము కంటిజోడు ఇవ్వబడును.

మేనేజర్ షోరూం

డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్.

సుశ్రీ సం॥ ఫాల్గుణ శుక్ల తదియ
వి॥ శ॥ 8-62 భరణి ఉ 10-38
రా॥ వ॥ 9-55 మొ: 11-25 వరకు
(శాలివాహన శకము: 17-1-1884)
7-4-1962 శనివారము

"వేదములుఁ దదంగములు సమాదరమునఁ జదివినను సుయజమానత్వాపాదకుఁ డైనను బ్రాహ్మణ తాదశ దక్కునె ప్రశాంతిఁ దక్కఁ గుమారా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

7 ఏప్రిల్ 1962

శనివారము

శ్రీ కందుకూరి స్మారకోత్సవాలు

కొద్ది రోజుల క్రిందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగము గారి స్మారకోత్సవములను నిర్వహించుటకు ప్రముఖులతో ఒక సంఘమును యేర్పాటు చేసినది. ఇది మిక్కిలి ముదావహమైన విషయము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనిర్మాణము జరిగిన తరువాత తెలుగు జాతికి వైతాళికులైన వారి సంస్మరణకు ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధను గైచుకొనుండుట అభినందనీయమైన విషయము. రాష్ట్ర ప్రభుత్వము నియమించిన కందుకూరి వీరేశలింగము స్మారకోత్సవ సంఘము కార్యక్రమము గూడ ప్రారంభమయినట్లు పత్రికలలో వెలువడుచున్న వార్తల వలన తెలియుచున్నది. రాష్ట్ర ప్రభుత్వము నియమించినయీసంఘానికి తెలుగు ప్రజల చే యూత అవసరము. నవ్యాంధ్ర నిర్మాత కందుకూరి స్మారకోత్సవాలను విజయవంతము చేయుటకు తెలుగు దేశములోని వివిధ ప్రాంతాలయందలిప్రజలు ఉత్సాహముతో ముందుకు రాగలరని ఆశించుచున్నాము.

తెలుగు జాతి సాంఘిక, సాహిత్య జీవనములో కారుచీకటులు, కాళరాత్రులు ముసురుకొన్న సమయములో వెలుగు దివ్వెలను వెలిగించి కాంతిరేఖలను ప్రసరింప జేసిన మహానుభావుడు వీరేశలింగము. తెలుగు బాల బాలికలకు అవసరమైన వాచకాలు మొదలుకొని తెలుగు పండిత ప్రకాండులు అంతవరకు ఊహించని వివిధ సాహిత్య ప్రక్రియలను ప్రప్రథమముగ తెలుగు భాషలో సృష్టించిన సాహిత్యవేత్త వీరేశలింగము. గహనమైన సూరి గద్యాన్ని వదలిపెట్టితే గద్య రచనకు గూడ తెలుగులో శ్రీకారము చుట్టినవాడు కందుకూరేనని చెప్పవలెను. కందుకూరి 'గద్యతిక్కన'యని సార్థకమైన బిరుదమును వహించినాడు. మన తెలుగుదేశములో సాహిత్యమునకు ఒక ప్రత్యేకమైన సాంఘిక ప్రయోజనమును, ఉద్దేశ్యమును కలిగించిన ఘనత వీరేశలింగము గారిదే.

మూఢాచారాలతో, అంధవిశ్వాసాలతో అయోమయమైయున్న తెలుగు సంఘానికి ఒక దారినిచూపించి సంఘసంస్కరణ పతాకము నెత్తిన విప్లవశీలి వీరేశలింగము. తను సృజించిన సాహిత్యమున గ మనుకువ్య సంఘసంస్కరణ; తను వెగ్గించిన పత్రికలకు లక్ష్యము జాతి సంస్కరణ. కేవలము బోధనలు, ఉపదేశాల వరకు మాత్రమే తన రంగమును ఆయన పరిమితపరచుకొనలేదు. స్వయముగా రంగములోనికి దుమికి, సంస్థలను స్థాపించి, ఉద్యమాలను నడిపించి యు పశక్తిని కదిలించి తన ఆశయాలకు కార్యరూపమును సిద్ధింపజేసిన యుగపురుషుడు వీరేశలింగము పంతులు. అఖిల భారత సంఘసంస్కరణ మహాసభల అధ్యక్షస్థానము కందుకూరి మనీషిని వరించినది. ఉత్తర భారతము కందుకూరిని, దక్షిణ దేశ విద్యాసాగరుడని ప్రశంసించ దగినంత కీర్తిని వీరేశలింగము సంపాదించినాడు. అట్టి మహనీయుని సముచితముగ సంస్మరించి గౌరవించ వలసిన బాధ్యత నేటి తెలుగు వారిది. కందుకూరి ఆశయాలను ఆచరించుట కంటె మించిన స్మారక చిహ్నము మరియొకటి యుండజాలదు. కందుకూరి కార్యస్థానమైన రాజమహేంద్రవరములో గల ఆయన స్మారక చిహ్నాలను సరియైన స్థితిలో నుంచుట మరియొక కర్తవ్యము. కందుకూరి స్మారకోత్సవాలు తెలుగు నేల నాలుగు చెరగుల వైభవోపేతముగ జరుగగలవని ఆశించుచున్నాము.

మిడిల్ స్కూలు నూతనభవన శంకుస్థాపన

తిరుమల దేవగుట్టలో

జిల్లాకలెక్టరుచే

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 6

తిరుమల దేవగుట్ట మాధ్యమిక పాఠశాల భవన విస్తృతి పథక కార్యక్రమానికి గత నెల 31వ తేదీ సాయంత్రము సంస్థ ఆవరణలో మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టరు శ్రీ జి. దస్తగిరి ఖురేషి శంకుస్థాపన చేశారు.

జిల్లాకలెక్టరు శ్రీ ఖురేషి తమ ప్రసంగములో పాఠశాల భవన విస్తరణకు స్థానిక పౌరులు విరాళాలు ఇచ్చి అధికముగా కృషి చేస్తున్నందుకు వారిని అభినందించారు. సమాజాభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల ప్రజలు చూపుతున్న శ్రద్ధాసక్తులను ఆయన ప్రశంసించి, వీటి నిర్వహణకు ప్రభుత్వపు ఆర్థిక సహాయము కొరకు యెదురు చూడవద్దని స్వయము సహాయము పైఆధారపడవలసిందని హితవు చెప్పారు.

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు జిల్లావిద్యాశాఖాధికారి కలెక్టరుకు స్వాగతముచెప్పి మాధ్యమిక పాఠశాలలో యెదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పట్టణ మునిసిపల్ వైస్‌చైర్‌మన్ శ్రీ అబ్దుల్ ఘని మాట్లాడుతూ ఈ సంస్థకు కొత్తభవనం నిర్మించే కార్యక్రమము యీ వేసవి కాలము ముగియుసరికి పూర్తిచేయడానికి కృషి జరుగుతుందన్నారు.

...—

హైద్రాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షుని యెన్నిక

ఏప్రిల్ 28న

హైద్రాబాదు, ఏప్రిల్ 6

హైద్రాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షుని యెన్నికయీనెల 28నజరుగుతుంది

ఇంతవరకు జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఉన్న డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య రాష్ట్రమంత్రి సభ్యులుగా నియమితులైన కారణాన పరిషత్తు అధ్యక్ష పదవికి యెన్నిక జరుపవలసిన అవసరమేర్పడింది.

ప్రస్తుతము పరిషత్తు ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న శ్రీ భోజ్ రెడ్డి అధ్యక్షులుగా ఎన్నిక కాగల సూచనలున్నవి.

ఎ. ఎస్. ఎస్.

...—

బసంత్ టాకీసు ప్రారంభోత్సవం

ఇబ్రహింపట్నంలో

రాష్ట్రశాసనమండలి అధ్యక్షునిచే

హైద్రాబాద్, ఏప్రిల్ 6

ఇబ్రహింపట్నంలో నూతనముగా నిర్మించిన సినిమా థియేటర్ బసంత్ టాకీసు రాష్ట్రశాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హన్మంతరావు నిన్న సాయంత్రముప్రారంభోత్సవంచేశారు.

రాష్ట్రాలకు ప్లానింగు బోర్డులు

ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రాష్ట్ర ప్లానింగ్ బోర్డులను ప్రతి రాష్ట్రం ఏర్పాటు చేయాలని ప్లానింగ్ కమీషన్ రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

ఈబోర్డులను దాదాపుప్లానింగ్‌కమీషన్ పద్ధతిలోనే యేర్పాటు చేయవచ్చును. ఇవి రాష్ట్ర ప్రణాళికలకు సంబంధించిన ముఖ్య విభాగాల నిర్ణయానికి ప్రాతిపదిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడగలవు.

రాష్ట్రబోర్డులు ముఖ్యమంత్రులు చైర్‌మన్‌లుగాను ఆర్థిక మంత్రులు సభ్యులుగాను కలిగి ఉంటవి. కేంద్ర ప్లానింగ్ కమీషన్‌కు వలెనే రాష్ట్ర బోర్డులు ఇద్దరు ముగ్గురు పూర్తికాలపు సభ్యుల కలిగి ఉండవచ్చును. ఆర్థిక సమస్యలు ప్లానింగులో ఈ సభ్యులు ప్రత్యేక విజ్ఞానాన్ని కలిగి ఉంటారు.

అల్లూరి జారీచేసిన ఉత్తర్వులను ఏ. సి. రద్దుపరచలేదు

విశాలాంధ్ర ప్రచురించిన వార్తను ఖండిస్తూ ప్రభుత్వ ప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 6

పబ్లిక్ వర్క్స్, విద్యుచ్ఛక్తి శాఖలలో బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి మాజీపబ్లిక్ వర్క్స్‌శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఎన్నికలకు ఆరు నెలల పూర్వం చేసిన ఉత్తర్వులను అమలుపరచవద్దని ఇప్పటి సేద్యపునీటివనరులు, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డిఉత్తర్వులు చేసినట్లు "విశాలాంధ్ర" 1962 మార్చి 20వ తేదీ సంచికలో ఒక వార్త ప్రకటించబడింది.

"ఈ వార్త అసత్యమైనది. దీనిలో ఆరోపించినట్లు ప్రస్తుతపు సేద్యపు నీటి వనరులు, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి, ఇలాంటి ఉత్తర్వులను చేటిని జారీ చేయలేదు" అని ప్రభుత్వం పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

.....

తంగేడుపల్లి ఉత్తమగ్రామముగా గుర్తింపు

నల్లగొండ జిల్లాలో

నల్లగొండ, ఏప్రిల్ 6

చౌటుప్పల్ పంచాయతీ సమితిలోకు గ్రామముగా పేర్కొనబడే తంగేడుపల్లి నల్లగొండ జిల్లాలోకల్లా ఉత్తమ గ్రామముగా 1961-62 లో యెన్నిక చేయబడినది నల్లగొండకు పశ్చిమముగా 35మైళ్ళ దూరంలో ఈ గ్రామం ఉన్నది. దీని జనాభా 3192 అని యిక్కడ 418 కుటుంబాలు ఉన్నాయని తెలుస్తున్నది.

చౌటుప్పల పంచాయతీసమితి సహకారముతో యీ గ్రామస్థులు తమ గ్రామాన్ని నవీన పద్ధతులలో ఉత్తమ వ్యవస్థగా రూపొందించుకొన్నారు.

ఈగ్రామములో ఆహారోత్పత్తి 15శాతానికి పెరిగింది. గ్రామస్థులలో 8 వందల మంది చదువను వ్రాయను నేర్చుకొన్నారు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యాన మహిళామండలి నెలకొల్పబడినది. యూత్‌క్లబ్, గ్రంథాలయము, కమ్యూనిటీ రేడియో, యేర్పాటు చేయబడ్డాయి. గ్రామములో స్థానికులు శ్రమదానముచేసి రోడ్డు నిర్మించారు. తంగేడుపల్లిగ్రామ పంచాయతి గ్రామాభ్యుదయాన్ని సాధించాలన్న ఆసక్తితో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నది. 1961-62లో ఈ గ్రామ పంచాయతి సమావేశాలు 18 జరిగాయి.

.....

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భిలాయ్ ఉక్కు కర్మాగారములో దాదాపు అన్నివిభాగాలలోనూ 1962 మార్చి నెలలో అత్యధిక ఉత్పత్తి జరిగింది.

ఈ మాసంలో 78,680 మెట్రిక్ టన్నుల ఉక్కు 98,569 మెట్రిక్ టన్నుల దుక్కు ఇనుము ఉత్పత్తి అయింది. ఇంతవరకు అత్యధిక నెలసరి ఉత్పత్తి జరిగింది. ఈ మాసంలోనే.

ఈనెలలో 88,868 మెట్రిక్ టన్నుల ఉక్కు కడ్డీలు తయారయ్యాయి. పట్టాలు, నిర్మాణ సామగ్రులమిల్లులో 22,705 మెట్రికు టన్నుల పట్టాలు, నిర్మాణసామగ్రులఉత్పత్తియయ్యాయి వ్యాపారపు సరుకుల మిల్లులో యీ నెలలో 18,920 మెట్రికుటన్నుల సరుకులు తయారయ్యాయి. 76,848 మెట్రికు టన్నుల యినుప దూలాలు 41,897 మెట్రికుటన్నుల లడ్డీలు తయారు అయ్యాయి.

...—

జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా తిరిగి ఆజాద్ యెన్నిక

జమ్మూ, ఏప్రిల్ 6

జమ్మూ-కాశ్మీరు శాసనసభ స్పీకర్‌గా తిరిగి సర్దార్ హర్‌బన్స్‌సింగ్ ఆజాద్ నేడు యేకగ్రీవంగా యెన్నికయ్యారు. ఆజాద్ పేరును కాశ్మీరు ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ప్రతిపాదిస్తూ రద్దుపరచబడిన శాసనసభలో ఆయన పార్లమెంటరీ సంప్రదాయానుగుణముగా కార్యక్రమాలమంజసామాన్యంగానిర్వహించారనిప్రశంసించారు.

—...—

జిల్లా పత్రికా విలేఖరుల గుర్తింపు కమిటీలు

హైద్రాబాదు, ఏప్రిల్ 6

రాష్ట్రంలోని హైద్రాబాదు జిల్లా మినహా మిగతా అన్ని జిల్లాలలోని జిల్లాపత్రికా విలేఖరుల గుర్తింపుసంఘాలు యేర్పాటు చేయాలనిరాష్ట్రసమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టరు తెలంగాణ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం మోదించింది.

పంచాయతీరాజ్య నిర్వహణలో పాలక విషయాలు

ఈ నెల 9 నుండి ముస్సోరీలో గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పంచాయతీ రాజ్య నిర్వహణలో పాలక విషయాలు అనే విషయాన్ని గురించి ముస్సోరీలో యీ నెల 9వ తేదీనుంచి 18వ తేదీవరకూ ఒకఉన్నత స్థాయి గోష్ఠి జరుగుతుంది.

సమాజాభివృద్ధి జాతీయ వ్యవస్థ యేర్పాటు చేసిన ఈ గోష్ఠికి దాదాపు 50 మంది ప్రముఖులు హాజరవుతారు. చర్చలలో పాల్గొనే వారిలో కొంత మంది ముఖ్యులు వీరు: శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ ఎమ్ ఆర్. మసాని, శ్రీ బలవంత్‌రాయ్ మెహతా, ప్రొఫెసర్ వి. కె.ఎస్. మీనన్, దివాన్ చమన్‌లాల్, రాష్ట్రప్రభుత్వాలఉన్నతోద్యోగులు కొందరుకూడా పాల్గొంటారు.

రాష్ట్రాలలో పంచాయతీ రాజ్య నిర్వహణను గురించి, దానినిపటిష్ఠంగా అభివృద్ధి చేసేందుకు తీసుకోదగు చర్యలను గురించి యీ గోష్ఠిలో ప్రధానముగా చర్చ సాగుతుంది.

...—

పాఠశాల నూతనభవనం ప్రారంభోత్సవం

వనపర్తిలో, రాష్ట్రమంత్రి శ్రీ మీర్ మహ్మదు అలీఖాన్ చే

మహమూబ్‌నగర్, ఏప్రిల్ 6

శ్రీ రాజా రామేశ్వరరావు వనపర్తిలో విరాళముగాఇచ్చిన స్థలంలో కొత్తగా నిర్మించబడ్డ (6 గదులుగల) పాఠశాల భవనాన్ని రాష్ట్ర భవనాలు హైవేస్ శాఖలమంత్రి జనాబ్ మీర్ అహ్మదలీఖాన్ ఈనెల 3న ప్రారంభోత్సవం చేశారు.

—...—

17.28 లక్షలమంది ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఉద్యోగులప్రభుత్వ భీమాపథకాన్ని 1962 మార్చి 31 వ తేదీ అర్ధరాత్రి నుంచి చెన్నరాష్ట్రంలో కుంభకోణానికి విస్తరింపజేశారు. ఇందువల్ల, యీ పథకంక్రింద మరో 1250 మంది ఫ్యాక్టరీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. దీనితో యీ సాంఘిక భద్రతా కార్యక్రమంక్రింద లాభం పొందే ఉద్యోగుల సంఖ్య 17,28,0958 పెరిగింది.

—...—

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 6

సికింద్రాబాదులోని బ్రూక్‌బాండ్ ఇండియా-ప్రయివేటులిమిటెడ్-మేనేజిమెంటుకూ పనివారలకు మధ్య ప్రమోషన్లు గురించిన ఒక ఫిర్యాదు విషయంలో ఏర్పడిన వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు.

చిట్టివలస జనవనార మిల్లుల యజమానులకూ పనివారలకూ మధ ఒక అసిస్టెంటు సూపర్‌వైజర్ తొలగింపు విషయంలోఏర్పడిన వివాదాన్ని పరిష్కారము కొరకు గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు

జగజీవన్‌రామ్ 55వ జన్మదినం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

కేంద్ర రైల్వేల మంత్రి జగజీవన్ రాం 54 పండ్లను పూర్తి చేసుకొని నిన్న 55వ సంవత్సరంలో ప్రవేశించారు. నిన్న వీరికి ఢిల్లీపౌరుల పక్షాన సన్మానం ఏర్పాటు చేయబడింది.

దీనికి కేంద్రరక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ అధ్యక్షత వహించారు. ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రులు పార్లమెంటు సభ్యులు అధికారులు అనధికారులు హాజరయినారు.

ఆయుర్వేద యునానీ విధానాలు

హాప్కిన్స్‌విశ్వవిద్యాలయంసర్వే

హైద్రాబాద్, ఏప్రిల్ 6

భారత దేశంలోని ఆయుర్వేద యునానీ సంస్థల యునైటెడ్ స్టేట్సు యొక్క జాన్‌హాప్కిన్స్ విశ్వవిద్యాలయంవారు ఈ వేసవిలో సర్వే చేస్తారు. ఈ విశ్వవిద్యాలయపు కాలిఫోర్నియా కాలేజీ (సోషియాలజీ అండ్ పారిజీ ప్రొఫెసర్ డాక్టర్ చార్లెస్ లెస్లీ ఈసర్వే జరుపుతారు.

బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా ఎం.సి. చాగ్లా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

వాషింగ్టన్‌లో భారత రాయబారిగా పనిచేసిన ఎమ్. సి. చాగ్లా బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా నియమింపబడినారు. మేనెలలో శ్రీ చాగ్లా తమ ఈ నూతన బాధ్యతను స్వీకరిస్తున్నారు.

కేవలం ఆదర్శాలను వల్లవేస్తే చాలదు

ఆదర్శాలను జీవితమార్గదర్శకంగా పాటించాలని ముఖ్యమంత్రి ఉగాది సందేశం

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ నీలంసంజీవరెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా, 1962 ఏప్రిల్ 5 వ తేదీన ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచిప్రసంగిస్తూ రాష్ట్రప్రజలకు శుభ కృతు సందేశమిచ్చారు.

